

# హత్యా? ఆత్మహత్యా?

''అది హత్యే. ఆత్మ హత్య కాదు'' అన్నది విరజ. చేతులోని పాత దినపత్రిక షెల్ఫ్ మీదికి విసిరేసింది విసుగ్గా.

''అది సూయిసైడే. హత్య కాదు'' అన్నది హరిణి.

''హతుని వుత్తరంగానీ, చిన్న స్లిప్‌గానీ కనిపించిందా హత్యజరిగినచోటగానీ హతుని జేబులోగానీ?'' విరజ క్రాసెగ్జామినర్ లాగా చూస్తూ అడిగింది.

''కనబడలేదింతవరకు. వెతుకుతున్నారు. నీవూ చూసినట్టే రూఢిగా అన్నావు హత్యకు కారణాలూ ఆధారాలూ వున్నాయా? నీకు ఫోన్‌లో అపరిచితులు చెప్పారా?'' హరిణి కోపంగా అడిగింది.

''రాజచంద్ర వీక్ పాయంట్ స్త్రీ. అందులోనూ, అందమూ వయసూ, తెలివీ, డబ్బూ, జాబూ వున్నామెకి మరీ మెతగ్గా కనబడి అందుతాడు చంద్ర. యెంత అధికారం హోదా తెలివీ వున్నా యెవరి వీక్ పాయింట్ వారిదీ. యెవరో హైవే రాబర్ బందిఖానానించి తప్పించుకుంటే మాత్రం కుటుంబం, హోదా, గౌరవ మర్యాదలూ, సిరిసంపదలూ అన్నీ త్రోసి వురిబెట్టుకుంటాడా? అది హత్యే. రామరాజు అనే నాటకంలో రామరాజుకి అన్నీ సద్గుణాలే. శౌర్యం, పరాక్రమం, వితరణ గుణం, కళలను గౌరవించటం, రాణిని గౌరవించుకోటం, యుద్ధ నీతి పాటించటం, క్షమాశక్తీ, హితుల సలహాలు చెవివొగ్గి వినటం అన్నీ సద్గుణాలే. స్త్రీలోలత్వం వల్ల హత్యగావింపబడ్డాడు. అదీ స్వంత కొడుకు వల్లే. వర్ణ వివక్షణ లేదా విషయంలో. ''ఉద్రేకంతో మొహం యెర్రబడేసుకున్న విరజను చూసి నవ్వుతూ అన్నది హరిణి. ''రాజన్నావు. అంగరక్షకులుంటారే!''. ఆఫీసర్లకీ వుంటారే?'' విరజ ఆవేశం తగ్గించాలని అడిగింది. ''యెన్ని వున్నా మృత్యువు పొంచి వుండి యేదో రూపంలో వచ్చి కబళిస్తుంది. దశరథుని మీదికి కైక రూపంలో వచ్చింది. అది మైథాలజీ కనక వేరే రకంగా అల్లారు''.

''గద్దీ కోసమా? ముస్లిమ్స్ అంతేలే. షాజహాన్ని హైసరసెట్టుచేచాడు

కొడుకు. నైజామ్‌కి న్యుమోనియా వచ్చి డాక్టర్లు ఆశ వదులుకుంటే, కొడుకు తాను గద్దీ యెక్కే అర్హత గలవాడనని అర్జీ పెట్టాడు. తండ్రి మృత్యువుతో పోరాడి గెలిచి, అంతా విని కనులెర్ర జేశాడు. గద్దీ అట్రాక్టివ్‌గా వుంటుంది'' అన్నది హరిణి.

''గద్దీ కోసం గాదు. కొడుకు పేరు రుస్తుమ్. అయేషా అనే స్త్రీ వాడి లేడీ లౌ. అది రాజు తనను బలాత్కారం చేసి అత్యాచారం జరిపాడనీ, రాజును చంపమనీ ప్రోద్బలం చేసింది. తన పగ తీరాలని, యువకుడు, అమాయకుడు, లోకజ్ఞానం లేని రుస్తుమ్‌ని రెచ్చగొట్టింది. రుస్తుమ్ గుడ్డి మోహంలోపడి రాజు మీద దొంగ దెబ్బ తీసి అయేషా పగ తీర్చాననుకున్నాడు. కాని రాజభటుల బారి నుండి తప్పించుకోవాల్సి వచ్చి దాక్కున్నాడు. అదుగో అప్పుడు తాను హత్య చేసింది తన తండ్రినేనని తెలిసింది. రాజభటులు రుస్తుమ్ కోసం, హంతకుని కోసం గాలిస్తూ, రాజు గుణగణాలు, ఔదార్యం, పరాక్రమం, శత్రువులనెట్లా దూరాన వుంచిందీ, మొదలైనవన్నీ మాట్లాడుకున్నారు. అంత గొప్పరాజుని దొంగలాగా ప్రవేశించి హత్యచేశాడు రుస్తుమ్. వాని తల్లినెట్లా గౌరవంగా చూసి హోదానిచ్చిందీ, వాని తల్లి రాజునెలా ఆకర్షించి, గౌరవించి మెప్పుపొందిందీ గూడా చెప్పుకెళ్లారు. దాక్కుని వున్న రుస్తుమ్ నిర్వీణ్ణుడైనాడు'' అతనిలో హిందూ రక్తం పొంగింది. ''అయ్యో! యెట్టి క్రూరుడను! కన్నతండ్రిని హత్య చేసిన పాడు చేతులివి. కుత్సిత బుద్ధితో కసిబట్టిన ఆడదాని మాటలు నమ్మాను. యెంతనైచ్యానికి పాల్పడ్డాను? ఈ పాపానికి ప్రాయశ్చిత్తం లేదు'' అని వేదనా వ్యధా జెందాడు. తండ్రి గొప్పతనం విన్నాడు గదా'' అంటున్నది విరజ.

''పట్టుబడ్డాడా? అయేషా స్ప్రయేమో? ఈ నాటకం నేను వినలేదు గానీ, ఒక క్రిమినల్ లాయరు రుస్తుమ్ వేషం వేసి జనాన్ని మెప్పించేవాడట. ఆ నాటకానికి కనక వర్షం కురిసేదట''.

''నాటకీయత వుండాలి. సమర్థులైన నటులు వేయాలి. కాసులు రాలుతాయి. అలెఫ్ పామే అనే గొప్ప పియమ్‌ని షూట్ చేశారుగా. మన పియమ్‌ని

అంగరక్షకుడే పొదచాటున దాగివుండి కాపువేసి యెదురుగా వచ్చి గుళ్లవర్షం కురిపించలేదూ! అన్నెందుకూ అంటే అది సిగ్నల్ అన్నారుట వాడి సహచరులు. ప్రతాపరుద్రీయం అనే నాటకంలో పిచ్చి యుగంధురుడు వేసి రక్తి కట్టించిన నటుని, ఆయన డాక్టరు, నాటక కర్త చూసి స్టేజీ మీది కొచ్చి, ''నువ్వు నటిస్తే నా నాటకానికీ, ఆ పాత్రకూ పేరు వచ్చింది'' అని కాశ్మీర్ శాలువా తన వంటి మీదిది తీసి నటునికి కప్పాడుట. స్ప్రియేనేమో.

'స్ప్రియే అయి వుండాలి. నా చిన్నప్పుడు రోషనారా అనే నాటకం విన్నా. మా తాతగారు నన్ను ఒళ్లో కూచోబెట్టుకుని చెప్తుంటే నాటకం చూస్తున్నట్టుండేది. రోషనారా ఢిల్లీ పాలకుడు ఔరంగజేబ్ రెండో చెల్లెలు. అన్నా చెల్లెలూ అతి క్రూరులు. పెద్ద చెల్లెలు జహనారాకి ఒక హిందూ విద్వాంసుడు సంగీతం నేర్పటానికి ఆమె మహల్‌కి వెళ్లటం విని తానూ నేరుస్తా రమ్మన్నది. తిరస్కరించాడని చంపించింది. ఔరంగజేబ్ సరేసరి. దారాను పాలకుడుగా పనికిరాడని, వాడు, కవీ గాయకుడూగానీ సమర్థుడుగాడని, యిస్లామ్ వ్యాపింపజేయాలని, అన్ననే గాక, వాని కొడుకునూ చంపించి గద్దీ యెక్కాడు. మరాతా వీరుడు శివాజీ తననెదిరించాడనీ, హిందూ మతం నిలబెడుతున్నాడనీ ముట్టడి వేసి ఆరు నెలలైనా పట్టలేక, శివాజీకి కొండ యెలుక అని బిరుదిచ్చి ముట్టడి చాలించి ఢిల్లీ వెళ్లిపోయాడు. రెండుసార్లు మోసపోయి పట్టుబడ్డా శివాజీ రొట్టెల బుట్టలో కూచుని పారిపోగలిగాడు. శెయిస్తఖాన్‌చేతివేళ్లు నరికి ఆయుధం పట్ట అశక్తునిగా చేశాడు. భాయీ భాయీ అని కౌగలించుకుని వైరం మరిచిపోదాం, నిరాయుధుడవై, అంగరక్షకులు లేకుండా రా అని వచ్చి శివాజీని చంపజూచిన అఫ్ జులాఖాన్ పొట్ట పులిగోళ్లతో చింపి పారిపోయినాడు శివాజీ. కూతవేటు దూరంలో వున్న అనుచరులను కలుసుకున్నాడు. రోషనారా స్ప్రై అని గ్రహించే దాని మాయలకు లొంగక సగౌరవంగా ఢిల్లీ పంపాడు శివాజీ. ఔరంగజేబ్‌ని చంపించి నిన్ను ఢిల్లీ సింహాసనం మీదుంచుతా'' అని ఆశపెట్టినా లొంగలేదు. శివాజీకి కావాల్సింది ఢిల్లీ సింహాసనం కాదు. మహారాష్ట్ర

కాపాడుకోటం, ముఘల్ దర్బార్‌లో నౌకరీ చేయకపోవటం, హిందూమతాన్ని నిలబెట్టుకోవటం. రోషనారాకి కోపమొచ్చి ''నిన్ను చంపిస్తా'' అన్నది. తిరస్కారాన్ని భరించలేకపోయింది. శివాజీ తల్లి జిజియాబాయే అలా తర్ఫీదిచ్చింది కొడుక్కు. అతను అడవిలో డేరాలో వుండగా, భటులు, అందమైన అమ్మాయిని తెచ్చి ''ముస్లిమ్‌లు యెత్తుకుపోతుంటే విడిపించి తెచ్చాం'' అని యెదురుగా నిలబడితే ''వాళ్ల తల్లిదండ్రుల కప్పగించి రండి'' అని పంపేసేవాడు శివాజీ. అపుడు తెల్లవారి పాలన వుండేది. ముస్లిమ్‌లకు అవమానంగా తోచి, కలెక్టరుతో చెప్పి ఆ నాటకం బాన్ చేయించారు. శివాజీ అనే పేరుతో అదే నాటకాన్ని వేరే జిల్లాలో ఆడి డబ్బు చేసుకున్నారు నటులు'' అని చప్పట్లు కొట్టి నవ్వింది హరిణి. విరజ నవ్వింది. ''చూశావా మీ తాతగారు నీకు చిన్నప్పుడే జనరల్ నాలెడ్జి వచ్చేట్లు కబుర్లు చెప్పారు. ఈ హతుడైన ఆఫీసరూ అలా ప్రమాదం వూహించగలిగి వున్నట్లయితే ప్రమాదం తప్పేది. నిక్షేపమంటి మనిషి''.

''మొదటి విషయానికొద్దాం. యెలా హత్య చేయబడ్డాడూ ఆఫీసర్? హైవే రాబర్ తప్పించుకోటం అంతా అల్లాటప్పాగాదే? అలారమ్, విజిలెన్సూ, కుక్కలూ'' అంటున్నది హరిణి.

''అదే వచ్చిన యిబ్బంది. బాధ్యత ఆఫీసరుదే. వాడు తప్పించుకునే వీలు కల్పించి బాధ్యుడు అంటారు. ఆ క్రైసిస్‌తో వికలమై, వేధింపులు తప్పవని స్తబ్ధుగా వున్నప్పుడు రిలెటివ్ అమృత వెలిసిందా క్వార్టర్సులో. శక్తియుక్తులతో ఆఫీసర్ని నార్మల్సీకి తెచ్చింది''.

''దగ్గర బంధువా? దాయాదా? రిలెటివ్ అంటే రిలేషన్సున్నదా? వరసకేమౌతుంది? తరచూ వెలిసేదా? చనవున్నదా?''

''నీకు ప్రశ్నలు ఏక ధాటిగా వేయటంలో మక్కువ. విశేషమనగా తెలిసే అడుగుతున్నట్టుంటాయా ప్రశ్నలు. వరసా? సిస్టరిన్లా అనచ్చు. తక్కిన ప్రశ్నల్లోనే సమాధానాలున్నాయి. యెలాగంటే వాట్‌డుయు మీన్? అంటే, ఐ మీన్ వాటైసే అని సమాధానం దానిలోనే వున్నది''.

'' ఇది వరకిలాటి పన్లు చేసి తప్పించుకున్నదా?''

''అఫ్‌కోర్స్ హరిణీ! సైకో అని నిక్‌నేమ్ పెట్టి వదిలేశారు. దూషణాలకు, నిందలకు అతీతురాలామె. మిన్ను విరిగి మీదపడినా చలించదా సైకో''. హరిణి ప్లేటు ఫిరాయించినట్టు వేడికోలుగా గొంతు పెట్టి వేడుకున్నది.

''రెండు సంఘటనలటువంటివి వినపించవా?

''మరపొస్తే గదా చెప్పలేకపోవటానికి. ఎర్రని ఎండాకాలంలో రోహిణికి రోళ్లు పగులుతాయనే రోజులో శలవలకని అక్క మేధా యింటికి వచ్చింది సైకో. వడగాడ్పులు, హీట్‌వేవ్స్ లాగి కొడుతున్నాయి. రాత్రిపడినా చల్లబడదు. కుంపటిలాగా వుంటున్నది వూరు. పదినెలల కాముడు అమృతకి అలవాటైనాడు. అందమైన వుయ్యాలలో వాడినుంచి, తీయగా జోలపాడేది. పిట్ట కథలు చెప్పేది. వుయ్యాల తాళ్లకు నాలుగ్గువైపులా తడి దుప్పటికట్టి వూపుతూ అవి వట్టి వేళ్ల తడికలన్నది. కాని కాముకి హీట్ స్ట్రోక్ అనుకుంటే న్యుమోనియాలోకి వెళ్లింది జబ్బు. కళ్లు పైకెత్తి చూచాడు కాముడు. దైవాన్ని తలుచుకున్నట్టున్నదా చూపు. నీలంగా అయినాడు. అందర్నీ చూడవచ్చిన పెద్దమ్మమ్మ పేరు భ్రమరాంబ, కాముడు హరిని చూడబోతున్నాడని అర్ధమై, కాముని రెండు చేతులతో యెత్తి తీసికెళ్లి చెట్టుకింద కూచుని కాళ్లు జాపి, కాముని తనకానించుకుని కూచోబెట్టి, ఆగకుండా కారే కన్నీటిని పమిటతో అద్దుకుంటూ శోకించింది. ''కామూ, నా తండ్రీ! నిజంగా మన్మథుడల్లే పుట్టావురా నాన్నా! వుంగరాల జుట్టు పైకి శిఖలాగా కట్టినా, చిన్ని వుంగరాల జుట్టు తెల్లని నుదుటి మీద పడేదిరా కామూ! నడక రాగానే పడుతూ లేస్తూ గునగునా వచ్చీరానీ అడుగులేస్తూ చిలకపలుకులు పలుకుతూ దాదా అని చేయి వూపుతూ, తలవూపుతూ వుంటే బాలకృష్ణునిలాగా యిల్లంతా వెలుగుతో నింపావురా కామూ'' అని తలెత్తి చూస్తే దగ్గరగా నిలబడి వున్నా అమృత కంటబడింది.

'' ఇంకేం? తేలిపోయింది. అమృతే నిన్ను హత్య చేసింది. తడిగుడ్డలు వుయ్యాల చుట్టూ కట్టటమేమిటీ? తేమగాలి వూపిరితిత్తుల్లోకి పోయి నెమ్ము

చేరి న్యుమోనియాలోకి లాగింది. కామూ నీలంగా కృష్ణుడల్లే అయినాడంటే పూపిరితిత్తులు పగిలినై. దీన్ని రానిస్తారెందుకే మేధా? నాయనా। బిడ్డా। మీ నాన్న మందయ్య. మందకొడిగా పుంటుంటే, నందయ్యని మందయ్య అన్నారు బంధువులు. ఆర్జన తప్పితే మరో ఆలోచన లేదురా కామూ'' శోకిస్తూనే శాపనార్థాలు పెట్టింది.

''చాలా బావున్నది శ్రవ్యకావ్యంలాగా వున్నది. భ్రమరాంబ చెల్లి పెద్ద మనమరాలు శాంత, డీసెంట్రీ అటాక్ అయి, ఇన్‌ఫెక్షనేమో మంచానికంటుకున్నది. శాంత భ్రమరాంబకే అలవాటు. దగ్గర పెట్టుకుని ముద్దు చేసేది పెద్దమ్మమ్మ. ఆపేక్షగల శాంత యెనిమిదోయేడే పన్లు అందుకునేది. బడికి పరుగుదీసేది. ఆటలు పాటలు, డాన్సులతో సందడి చేసేది. ''మామయ్య తామరాకు వెండి పళ్లెంనే కడుగుతా అమ్మమ్మా, పనిమనిషికి వేయకు. మట్టి వేసి తోముతున్నదది. షీకాయి పొడితో కడుగుతా అమ్మమ్మ. చాదు, తిలకం చేయటం నేర్పవూ'' అనేది హార్మనీ కొనిబెట్టి మేష్టర్ని పెట్టింది అమ్మమ్మ. శాంత యెంత త్వరగా నేర్చిందంటే, ''రెండు చేతులతో వాయిస్తానమ్మమ్మ చూడు. రా. నువ్వు గాలిపొయ్యి'' అని పిలిచేది. అంత చనవూ ఆపేక్షా శాంత అంటే. జాజికాయ గ్రహిణి చేసి తినిపించి పచ్చం వండి పెడితే కోలుకున్నది శాంత.

దసరా శలవులకి అమృత వచ్చింది శాంత యింటికి. భ్రమరాంబ గుడ్లు పెట్టుకు చూసింది అమృతని ''శాంతా, నే పోతా. కోడలుకి తొమ్మిదో నెల. చేయలేదు'' అన్నది.

''పోదువుగాని లే అమ్మమ్మా. కాస్త హాయిగా వున్నది నువ్వుంటే. అత్తయ్య తల్లి వస్తుంది పురుడు పోయటానికి వచ్చానని చెప్తూ తనక్కావాల్సినవన్నీ చేసుకు తింటుంది'' అని హాస్యాలాడింది శాంత. భ్రమరాంబను పోనివ్వలేదు. మనమరాలు కూతురు వరాలుకి గొంతునెప్పి జలుబు జ్వరం వచ్చాయి. అమృత వరాల్ని వుయ్యాల్లో పెట్టి వూపుతూ లాలిపాటలు పాడింది. అమ్మమ్మ చూసి ''అంతగా వూపకే అమృతా. వుయ్యాల అవతల గోడకి కొట్టుకుంటుందేమో.

వరాలుకి బాగాలేదు''. అన్నా వూపటం ఆపలేదు అమృత అని చెప్తూ అమ్మమ్మ మొహానికి కొంగు ఆనించుకుని యేడవసాగింది.

''యేమైందీ? తీవ్రమైందా వరాలుకి?'' హరిణి అడిగింది.

''నాలుగేళ్లనిండి అయిదోయేడు వచ్చిన వరాలుకంఠం వాయి వచ్చిపోయింది. మాటలు, చేతులతో తనకన్నా రెండేళ్లే పెద్దవాడైన అన్నను వోదార్చింది వరాలు''.

''అదేం సుస్తీనే వినలేదే'' అన్నది హరిణి.

''దాని పేరు డిఫ్తీరియా. అప్పుడది వూళ్లో పిల్లలకి ముమ్మరంగా తాకి తీసుకుపోతున్నది. అది కంటేజియస్. వరాల్ని చంకనేసుకుని, సంసారనౌక అనే సినిమాకు వెళ్లి వచ్చింది అమృత. ఆనాడే తాకిందా వ్యాధి. తీసికెళ్లకు అంటే విన్నది గాదు. వైద్యం చేసిన డాక్టరు చెప్పాడు. ''అది జలుబు గాదు'' కంఠమంతా పూసి, పూత ముదిరి గొంతుబిగిసిపోతుంది. మేధా మందయ్య శోకించారు. మందయ్య అపరకర్మ చేశాడు''. ''హారిబుల్. అసలు కథలోకొద్దాం'' అన్నది హరిణి.

''ఆఫీసర్ యేమని నిగ్గదీస్తారోనని వర్రీ అవుతుండగా వచ్చింది అమృత. అత్తమామలు వచ్చి కూతుర్నీ ఆర్గురు పిల్లల్నీ తీసికెళ్లారు. వాళ్లే అలవాటు పిల్లలకి. ఏడో డెలివరీ. భార్యకు ఇల్లు దుర్భరమైతే సమయానికి వచ్చింది అనుకున్నాడు. ఇల్లు సందడి చేస్తూ మంచి భోజనం, ఫలహారాలు అందిస్తూ కబుర్లాడింది. అమృత టీనేజరప్పుడే బళ్లోనూ, కాలేజీలో చేరాకనూ, ఆనివర్సరీలకి నాటకాలలో పాల్గొన్నది. అన్నిటిలోకీ రాణించి పతకం తెచ్చింది చిత్రాంగి పాత్ర. మెప్పుపొందిన పాత్ర మంథర. వాళ్ల ప్రిన్సిపాల్ సౌండ్ ట్రాక్ తీయించి రికార్డు వినిపించీ తర్ఫీదిచ్చింది. అమృతకి అంతా కంఠోపాఠం పాటలతో సహా''.

''చిత్రాంగికి గూడా పాటలుంటాయా? నే వినలేదు. అసలు కథే తిన్నగా తెలియదు. ఇఫ్ యు డోంట్ మైండ్ చెప్తే వింటా''.

''విల్లింగ్లీ. రాజు వేటకు వెళ్లి, భటులకు దూరమై, డస్సి, దప్పిక గొని, సొమ్మసిల్లి పడిపోయాడు. అడివి జాతి యువతి చూసి, జాలిపడి శీతలోపచారాలు చేసి, చల్లని కొబ్బరి నీరు తాగించి, వుపచారం చేసి బడలిక తీర్చింది. రాజు మెచ్చి, దాని సొగసు, వయసు, పొంకమైన శరీరం, బెడిస చేపల్లాంటి కళ్లూ చూసి, విరబోసివున్నా చిక్కని నల్లని జుట్టు చూసి వరించి, తనతో రాజధానికి తెచ్చి పెళ్లి చేసుకుని, రెండవ రాణి అన్నాడు. వేరే మహల్లో వుంచాడు''.

''పట్టపురాణి లేదూ? సంతు కలగలేదూ?''

'' ఆమె పేరు రత్నాంగి. ఒకే ఒక కొడుకు. సారంగధరుడు''.

''రాజుకి వయసు మళ్లి వుండాలి. ముప్పున బ్రాయంపుటాలు అని విని వుండాలే రాజు. యెందుకు తెచ్చాడో చిత్రాంగినీ?''.

అలా తేవటం రాజ లక్షణం. రాయలుకి రాణులుగాక జనానా వుండేది. రుక్మాంగద మహారాజు వేటకెళ్లి మోహినిని తెచ్చాడు. వారికీ ఒక్కడే కొడుకు. రాణిపేరు వింధ్యావళి. ధశరధునికి యిద్దరు భార్యలుండగా, మూడవ ఆమెను కైకను పెళ్లాడి తెచ్చుకుని ముద్దు చేశాడు. చరిత్ర చూసినా పల్నాటి రాజు నాగమ్మ అనే నాయకురాలిని బసివిని చేరదీసి దానికి లొంగాడు.

''బావుంది. ప్రమాదించిందెందుకు?''

''వైభవం చూసుకుని మురిసింది చిత్రాంగి. కాని యువరాజు సారంగుని తన యీడు వానిని చూసేప్పటికి, రాజు ముసిలిలాగా కనిపించాడు. సారంగుని పట్టాలని తపించింది. ఆమె పాడే పాటలో అది వెల్లడౌతుంది.

యెన్నడో మానస హర సారంగధర

నిన్నెదనే నిలుపుకొంటి। నిన్నెడబాసి నిలువనంటి।

కన్నెను గాన గావుమంటి।

మాన ప్రాణ ధనమర్పింపగా యెన్నడో మానసహర॥

'పులిబోనులో కెందుకెళ్లాడు సారంగుడు?''

''పావురాల పందెం వేసి, ఆనందిస్తున్నాడు. యెవరి పావురం అన్ని పావురాలకన్నా యెత్తుకి పోయి, పల్లటీలు కొడుతూ చాలాసేపు ఆకాశంలో వుంటుందో వారు గెలిచినట్టు, సారంగుని పావురం గెలిస్తే, ''నేనే గెలిచా''నని గర్వించాడు. కాని ఆ మాయదారి పావురం పోయి పోయి మా తాత పాదలో కాలేశాడు అన్నట్టు చిత్రాంగి మేడమీద వాలింది. చిత్రాంగి ఆ పావురాన్ని పట్టింది. గెలుపుకి మైమరిచి, ఆ పావురాన్ని తెచ్చుకోవాలనుకున్నాడు సారంగ. గెలిపించింది గదూ. వదలలేడు''.

''వారించలేదెవరూ?''

''విధి విలాసం. చాలామందికి చాలామంది రాబోయే ప్రమాదం సూచించి వార్నింగిచ్చారు. విన్నారా? ప్రెసిడెంట్ కొడుక్కి చెప్పారు. మంచుదారి కానరావటం లేదు. పైగా రాత్రి. వెళ్లకు. పొద్దున్నే వెళ్లచ్చు అన్నారు. విన్నాడాయాడాదే అయింది. పైలట్‌గా లైసెన్సు వచ్చి. కొత్త స్వంత ప్లేన్ పెళ్లికి అటెండ్ కావాలన్నాడు. ప్రమాదించిందిగా. అక్కడ ఐస్ కాడలు కదులుతున్నాయి. వెళ్లద్దు ప్రమాదం అన్నారు పెద్దలు. టైటానిక్ ఓడ అధికారులు విన్నారా? రావణుని ఆపాలని మారీచుడు ట్రై చేశాడు. పౌరుషహీనమన్నాడు. దొంగతనం రాజలక్షణం కాదన్నాడు. లంకేశ్వరుడు విన్నాడా? వాలి విన్నాడా తార చెప్పిందే. లక్ష్మణుడు ''అది మాయలేడి. ఇక్కడే యెందుకు తిరుగుతున్నది'' అంటే రాముడు విన్నాడా? ఇగో. ప్రజాకవి నవ్వి ''కనక మృ గము యిలను కలదులేదనుచును తరుణి విడిచి చనియె దాశరథియు। తెలివిలేనివాడు దేవుడెట్లాయెరా? మంత్రి కొడుకు సుబుద్ధి తలంటుకి తయారౌతూ ఒంటికి నూనె పట్టించి వుండగా, సారంగుడు వెళ్లి అంతా చెప్పి ''పావురం తెచ్చుకోటానికి పిన్ని మేడకు వెళ్తున్నాను'' అనగానే సుబుద్ధి, ''మిత్రమా! సారంగా! శకునం బాగా లేదు. నూనె పూసుకున్నా వానిని చూచావు. అంతేగాక సారంగా, ''రాజిపుడు రాలేడు. వేటకెళ్లాడు. రమణీమణియో నీ యీడుదే. నిన్నెలాగైనా పట్టాలని చూస్తున్నదని విన్నాను. రాజు వచ్చాక

వెళ్ళవుగాని. పోనీ పావురం తెమ్మని చెలికానిని పంపు'' అని హితము చెప్పాడు సుబుద్ధి. పిన్నేగా. యేం చేస్తుంది లెమ్మని వెళ్లాడు సారంగ''.

''సారంగుని ప్రేమించిందిగా చిత్రాంగి''

''ప్రేమ ఫలించక, విఫలమై అవమానింపబడితే ప్రేమస్థానే పగపుడుతుంది అదలా చేయిస్తుంది''

''దాసీలెవరూ లేరా మేడలో? రాణి గదా?''

'' ఒక బిజినెస్‌మాన్ని ఒక నేవలాఫీసరు పొద్దున యెనిమిదిన్నరకి, పిస్టల్ పేల్చి చంపాడు పాత దిన పత్రికలో చదివాను. నేనూ నీవడిగినట్టే అడిగా. మృత్యువు పొంచివుండి మీద కురికి కబళిస్తుంది. పియమ్‌ని, మృత్యువు పొదలో పొంచి వుండి, పొద్దుటిపూట పత్రికా విలేఖరికి దర్శన మివ్వ ఒంటరిగా వస్తున్నదాన్ని, అంగ రక్షకుడు యెదురుగా వచ్చి గుళ్లవర్షం కురిపించాడు. వాడూ గుండెకరైనాడనుకో. యెకాంప్లిస్‌ని ''అన్ని గుళ్లెందుకు'' అనడిగితే ''అది సిగ్నల్. పని పూర్తి చేశాము'' అని సమాధానం. ఉక్కు కవచం, ఆక్సిజన్ సిలిండర్ వంటివి వున్నాయి పియంకి. అలాగే మరో ప్రిన్సెస్ భువనసుందరి కారు ప్రమాదంలో యిరుక్కున్నప్పుడు మోబైల్ హాస్పటల్, సర్జికల్ పరికరాలున్న కిట్ వున్నాయి. కాని సమయానికందలేదు''.

''నిజమే. కథలో కథలొస్తున్నాయి ఇంటరెస్టింగా. మన హత్యానేరం యెంతవరకు నడిచిందో మరిచాను'' అన్నది హరిణి '' ఆఫీసర్ వ్యధకులోనై, వంటరిగా బెడ్‌రూమ్‌లో వుండగా అమృత ప్రవేశించింది. ఆమెకు అడ్డే లేదా యింట్లో. ఇటూ అటూ విలాసంగా, వయ్యారంగా తిరుగుతూ యేదో సద్దుతూ, పక్క దిద్దుతూ, మధ్య మధ్య ఒక పత్రిక తిరగేస్తూ, నవ్వుతూ వూతపదం ''ఉరిబెట్టుకో. ఉరిబెట్టుకో'', అని వాడుతూ కొంత మనోవ్యధ తగ్గిస్తున్నది. ''సాఫ్ట్ డ్రింకే'' అని హార్డ్ డ్రింక్ అందించింది ఆఫీసర్‌కి. ''నీవు సారంగధర, నేను చిత్రాంగి. వింత యేమనగా చిత్రాంగే సారంగుని మేడకొచ్చింది''.

''పావురం మిషపెట్టి నీ మేడమీదికొచ్చా సారంగా.

ఆహాముదమాయెను నా మదికిన్

నీ దయనాకొదవెన్ సారంగా। నీ దయనా కొదవెన్।

వేగమె నీ యెదలో నను జేర్పగ। మోదముగా మన

కిందొనరింపగ। కాదను వారేరీ। సుకుమారా। '' ఆహాముదమాయెను.

అని హొయలు చూపుతూ పాడుతూ ఆడింది సైకో.

నాటకంలో సారంగుడు మొదట కోపగించనూ లేదు. చిరాకూ పడలేదు. ''నువ్వు రాజుగారి సొత్తువి పిన్నీ. ఇది రాజ్యం. అడివిగాదు. చట్టముంది. రాజద్రోహనేరం కిందపట్టుబడినవానికి మరణశిక్ష వేస్తారు. పావురమియ్యిపోతాను'' అన్నాడు. అలాగే ఆఫీసరూ, నిషాలోకి పోయినా కామ్‌గానే వున్నాడు. సైకోని, దగ్గరసా వచ్చినా వడేసి పట్టలేదు.

''పిన్నీ పీచురా! అదేం పిలుపూ సారంగా! మనం లవర్స్! మొహమాటపడుతున్నట్టున్నావే సారంగా'' అంటూ మళ్లా పాటా అభినయం అందుకున్నది సైకో. లైట్లు వెలుగుతున్నాయి.

''మాటపడకు। మొహమాటపడకు రా సఖా। మోమాటపడకు। మోమాట పడకు। మురసిపోతి గద నీ రాకకు తరుణమొదవుడెపుదాయని। తరుణ మొదవుడెప్పుడెపుడని। అయ్యో, అరుదెంచితివీ యెడకిటు। కరుణ బరపినంతను సఖా। మాటపడకు మోమాటపడకు రా సఖా'' అని నిజంగా చిత్రాంగి హావభావాలు చూపింది అమృత సైకో''

''ఎక్సైటింగా, థ్రిల్లర్‌లాగా వున్నది వింటుంటూనే. నాటకం చూస్తుంటే యెలా వుండేదో. ప్రమాదమెలా మొదలైంది?'' ''సారంగధరుడు, తనను నిరసించి వెళ్లిపోతున్నాడని చూసిన చిత్రాంగి సారంగుని పోకుండా పట్టుకుంటే, పెనుగులాట కుస్తీ, బలాబలాలు తేల్చుకోటం మొదలైంది. పారిపోవాలని సారంగుని ప్రయత్నం పడకమీదికి లాక్కెళ్లాలని చిత్రాంగి పట్టుదల. పౌరుషం

పొడుచుకొచ్చింది. కోర్కెతీరేట్టు లేదని గ్రహించిన అడివి మనిషి చిత్రాంగి సారంగుని నడుమున వున్న పట్టుధట్టీ గూడా లాగేసింది. సారంగుడు నిలబడ్డాడు'' రాజుతో చెప్పి నిన్ను చంపిస్తా సారంగా!'' అన్నది చిత్రాంగి రొప్పుతూ.

సారంగుడు భయపడలేదు. ''పతి కెంత ప్రీతి నీపైనున్న నేమాయె? న్యాయంబు పాలింప నరయడమ్మ? నిజము కల్లగజేసి నీ వెంత పల్కిన। విని నిన్ను నమ్మువారుండ వలదటమ్మ'' అని తీయని కంఠంతో సీస పద్యం చదివి ''మృత్యువు నిన్ను వదలదు'' అని వెళ్లిపోయాడు. అదే స్టైల్లో, ''నీ క్రైసిస్ తప్పించుకోటానికదే మార్గం ఆఫీసర్! నీకు చాతకాకపోతే నేనే పెడతామరి. అదీ నాటకమేననుకో. నిజంగా పెడతామా?'' అని పకాపక నవ్వింది సైకో.

మందబుద్ధిలాగా చూశాడు ఆఫీసర్. ''అదే మంచి పనేమో'' అనుకున్నాడు. సమయానికి విరజిమ్మటానికి మాటలూ లేవు. చెల్లి పెళ్లి, తల్లిదండ్రుల యాత్రలు. తమ్ముడిని విడిపించటం. వాడు స్కామ్‌లో యిరుక్కున్నాడు. ఒక కోటీ యిరవై లక్షల స్కామ్. పాల సరఫరా ప్లాంట్, వర్కర్స్. తల దిమ్మెక్కి కనురెప్పలు బరువుగా వున్న ఆఫీసర్ లేచాడు.

''వుండుకమే విరజా. నాటకమేమైందీ? సారంగునికి శిక్ష పడిందా?యేం శిక్ష? తల నరికించాడా, వురిబెట్టారా? దేశ బహిష్కారమా? అత్యాచారం యెలా ప్రూవ్ చేసింది పింతల్లి చిత్రాంగి?''

''హరిణి గారూ బాగా వుద్రేకపడుతున్నారే? పిన్ని గ్లాస్ బాంగిల్సు పగలగొట్టుకుని, జుట్టు రక్కుకుని, చీరా రవికా చింపుకుని, వళ్లూ మొహం గాయాలు చేసుకుని తల బొప్పులు కట్టించుకుని, వల వలా యేడ్చి గొంతు బొంగురుపోయేట్టు చేసుకుని, కన్నీళ్ల ప్రవాహం కట్టించి, చెంపల మీద కన్నీటి చారికలు పడేట్టు చేసింది. వాటితో నమ్మకం కలగదేమో రాజుకి అని సారంగుని ఛురిక, పట్టుదట్టీ చూపించింది. పావురమనే మిషతో వచ్చి అత్యాచారం జరిపాడు'' అన్నది కిందబడి పొర్లిపొర్లి యేడుస్తూ.

''రాజు నమ్మాడూ అదంతా? నా కొడుకలా చేయడే అనలేదూ? దాసీలంతా యేమైనారు?'' ''అనలేదు. మొహం కందిపోయింది. పళ్లు గిట్ట కరిచింది. మనిషి అసలే యెరుపు''.

''అది నాటకం. ఉద్రేకపడకు''. దయ్యమైనావంటే యెలా నమ్మారో?'' అని కృష్ణదేవరాయలు అంటే రామలింగడు ''దానిదేమున్నది మహారాజా నమ్మేవాడుంటే దేనినైనా నమ్మించవచ్చు'' అన్నాడు. శిక్షాస్మృతిలో అటువంటి వానికి శిక్షలేదూ?'' అని రాయలు మళ్లా అడిగాడు.

''వినేవాడి చెవులు కోయటమే నమ్మించే వాడికి శిక్ష'' అని హాస్యమాడాడు రామలింగడు.

'' ఇంతకూ యేం శిక్షపడిందీ సారంగునికీ?'' నాటకీయతేగాక ఉత్కంఠ కలిగించే శక్తి వున్నదా డ్రామాకి'' ''నువ్వు బాగా పబ్లిసిటీ యిస్తున్నావు ఆ డ్రామాకి విరజాదేవీ. నాకు నాటకం చూడాలనిపిస్తున్నది'' అని నవ్వింది హరిణి.

''న్యాయనిర్ణేతల యెదుట న్యాయస్థానంలో నించోబెట్టారు సారంగుని. రాజు సింహాసనమధిష్ఠించాడు. అంతా విని శిక్ష చెప్పమన్నాడు రాజు. పిన్నేమో వధ్యశిలమీద తలపెట్టించి నరికిస్తాడని ఆశించింది. విచారణ చివర తీర్పరులు చెప్పిన శిక్ష చిత్రాంగి చెవినపడేశారు దాసీలు. కళ్లు పెద్దవై స్మృతి తప్పి పడిపోయింది చిత్రాంగి. ఉపచారాలు చేసి తెలివి తెప్పించారు దాసీలు''.

''యెంత సేపటికీ శిక్ష చెప్పక నానుస్తున్నావెందుకూ?'' అని విసుక్కున్నది హరిణి.

''నడిచి పిన్ని మేడ కెళ్లి, చేతులతో బాధించాడు గనక నేరస్థుని స్మశానానికి తీసికెళ్లి కాళ్లూ చేతులూ నరికి అక్కడే వదిలేసి రమ్మని శిక్ష. దాహంతో పోతాడు నేరస్థుడు''.

''డ్రెడ్‌ఫుల్. టెరిబుల్. టెరిబుల్'' అని అరిచింది హరిణి.

''సారంగుడేమనలేదూ?'' అన్నది కూలబడి.

''ఏ పాపమెరుగునే నే పాపమెరుగు। నా పైగి నియకు తండ్రీ నా ప్రాప్తికే మందు? యే పాపమెరుగనే నేపాపమెరుగ'' అని రాజుకి నమస్కరించి పైకి చూసి ప్రార్థించాడు. ''గోపాలదేవా। నా పాలి రావా? నా పై దయలేకున్న పినతల్లి కాపాడు'' అని పాడి ''యివాళ కాకపోయినా రేపైనా నిజం బైటికొస్తుంది. దాగివుండదు. అన్నాడు. చిత్రాంగేమో ''భరియింప గజాలా। ఆహా। భరియింపగజాలా। నరికెదరీ సారంగు నిర్దోషిని। అయ్యో! నాకేల తెల్పనగు। అని కత్తిపెట్టి గుండెల్లో పొడుచుకున్నదని ఒక కథ''. హరిణి నోరుదెరిచి వుండిపోయింది. తేరుకుని ''మన టాపిక్ యేమైంది అది విందాం'' అన్నది.

''అర్ధరాత్రి అంకమ్మ శివాలని సరసం విరసమైంది''.

''రావటం మానేశారేం అమృతా? నేనూరుకోను''. ఆఫీసర్ కళ్లు తేలిపోతూ మూతలుపడుతూ నీటిపొరలు అడ్డుపడినట్టున్నాయి. అంతరాత్మ'' నువ్వు సేవించింది హార్డ్ డ్రింక్ అంటున్నది. అందులో స్లీపింగ్ టాబ్లెట్ కలిసిందేమో అని గూడా రహస్యంగా అన్నది అంతరాత్మ. బలాఢ్యుడు గదూ ఆఫీసర్ తల విదిలించి లేచాడు''.

''వూరుకోకపోతే వురిబెట్టుకో. మా గొప్ప యిల్లాలు. మేనగోడలని దాన్ని ముద్దు చేశావు. యేటా కడుపుపంట పండిస్తున్నది. నేనూ పండించగలనంటే అకతాయిలాగా జవాబిచ్చావు. దాన్ని మర్డర్ చేయించమనీ ప్రొఫెషనల్ ఖూనీకోర్ల పేర్లూ చెప్పాను నీకు. కాని అభినవ సారంగధరునిలాగా ''యే పాపమెరుగదు అమాయక. బిడ్డల తల్లి. నిజందాగక అంతా బైటపడి, నా కంఠానికి వురిబడుతుంద''న్నావు ఆఫీసర్. నేను అభినవ చిత్రాంగిని. నీపైవారికి నీ మీద కొండేలు చెప్పి యెలాగూ వురిబెట్టిస్తా. ఆ హైవే రాబర్ నా లవ్వర్. వాడి పరారీ సుగమం చేసింది నేనే ఆఫీసర్. బంగారం రొఖ్ఖం విరజిమ్మటమేగాక, కృష్ణుడు మాస్ హిప్నాటిజమ్ చేసినట్టు నేను మాస్ బురిడీ వేశా. నక్కలన్నీ నా పథకం విజయవంతం చేసినై. అడివిలో వాహనం రెడీగా వుంచమన్నా. ఇగ్నీషన్‌కీ దానికే వేలాడుతూ వుంటుందని రాబర్‌కి సెల్‌ఫోన్ ద్వారా చెప్పా'' అని పకాపక నవ్వుతూ

'' ఆఫీసర్! రాబర్ డబ్బెక్కడ దాచాడో కనిబెట్టి వాడిద్వారానే తెలుసుకుని, కక్కించా. అది వాడి వాడికి ఫ్రీడమ్ వచ్చేట్టు చేశా. కూడబెట్టిన సొమ్ము కుడువబోడు. దొంగలకగునో దొరలకగునో'' అన్నాడు శతకకారుడు. మహా మహా నవాబులు కూడబెట్టినదే దొరలకు చెందింది''.

''నువే శ్రమ తీసుకో అమృతా. పైవారి కెందుకు? నాకూ శ్రమ తప్పించినదానివౌతావు. యెంతైనా ప్రాణం మీద తీపి ఆ పని చేయలేదేమో. అది ఆత్మహత్య అని నమ్మించు'' అంటున్నాడు మతిబోయినవాడల్లే.

'' ఓ.కే. ఓ.కే. ఆఫీసర్, నీ బెడ్‌మీద నించో, ఫాన్‌కి రోప్ రెడీ. అది స్ప్రింగ్ కాట్. యెటుబడితే అటు జరుపుకోవచ్చని కొనుక్కున్నావు. మువ్వబుల్ కాట్'' అని నవ్వుతూ, నవ్విస్తూ, నమ్మిస్తూ, కవ్విస్తూ గాభరా పడకుండా పనిపూర్తి చేసి, వెనక్కి చూసి బెడ్‌రూమ్ వదిలి వెళ్లిపోయింది సైకో.

హరిణి నేలమీద వాలిపోయింది. విరజకి అదుర్దా కలిగింది. చన్నీళ్లు మొహాన చల్లినా తెలివి రాలేదు హరిణికి. రెండు చేతులా యెత్తి తీసికెళ్లి ఎసిరూమ్‌లో వుంచి పరుగెత్తుకెళ్లి పోర్ట్‌వైన్ చిన్నగ్లాసులో పోసితెచ్చి హరిణిని తనకానించుకుని కొంచెం కొంచెం గొంతులో పోస్తూ గొంతు మీదా గుండెలమీదా రాచింది విరజ.

కళ్లు విప్పితే మొహాన చల్లని రుమాల వేసి పడుకోబెట్టింది. ''అంత సున్నితమైన మనస్సుగలదానివి ఆ టాపిక్ యెత్తరాదు హరిణీ. ఆర్ యు ఓ.కె.?'' అన్నది విరజ.

## 5

'' ఇప్పటికీ అది సూసైడనే అంటా విరజా. సైకోతోనా చెలగాటం? నెత్తినెక్కించుకోవటం, చనవీయటం సూసైడల్ యాక్ట్. రెబెకా అనే నవలలో, రెబెకా అనే గృహిణి తనకు యిన్‌క్యూరబుల్ కాన్సరు రావటమేగాక అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో వున్నదని డాక్టర్ వల్ల తెలుసుకుని, ఆమె నడవడే మంచిది కాదు, ఎస్టేట్

అధికారి అయిన భర్తను రెచ్చగొట్టి ప్రవోక్ చేసి తనను షూట్ చేయగలిగే ట్టు చేసింది రెబెకా. నవ్వుతూనే వున్నది. మగడు మర్డర్ కేసులో యిరుక్కోవాలని ఆశయం. యాచ్‌మీద జరిగింది. అది మునిగింది. కాని కేసైంది. యాచ్ చేసి అమ్మినవాడు వాదించాడు'' నా కింతమటుకు చెడ్డపేరు రాలేదు. యాచ్‌కి కన్నాలెందుకు పడ్డాయి'' కాని భర్త యొక్క లాయరు సమర్దుడు అది ఆత్మహత్య అని ప్రువ్ చేసి వాదించి, భర్తను వదిలించాడు. ఆయన ఒక యువతిని పెళ్లాడి తెచ్చుకుంటే దానిని హౌస్‌కీపర్ యేడిపించటంతో నవల నడుస్తుంది. రెబెకా లవ్వర్'' అది అంటువ్యాధి?'' అంటాడు భయపడుతూ ''యేమో షూకు తెలియదు. డాక్టర్నే సంప్రదించు'' అని తరివేశాడు లాయరు. వేలిముద్రలుంటాయే విరజా? నేర్పుగా అరెస్ట్ చేస్తారే? యెలా తప్పించుకున్నదో చెప్పగలవా?''

''తన హావభావ విలాసాలు, అభినయం, అబిడిదిబిడి మాటలు, పకాపకనవ్వటం, నటనతో కోర్టును గడగడలాడించి బుద్ధిహీనుల్ని చేసింది. ఆఫీసర్ వర్రీని చేతుల్తో తుడిచేశానన్నది. పరీక్షలు చేయిస్తే డాక్టర్ సర్టిఫై చేశాడు. '' ఆ జబ్బు అలా చేయిస్తుంది. అలివిగాదు. ఆమె తెలిసి చేయలేదు. తెలియకే చేసింది. యే శిక్షకూ వెరవదు. చింతించదు. పశ్చాత్తాపమసలే వుండదు యువరానర్. ఆ జన్మాంతం ట్రీట్‌మెంట్ యిప్పిస్తూనే వుండాలి. ఫ్రీడమ్ యివ్వరాదు. కట్టడి లోనే వుంచాలి. ప్రాణం మీద తీపి లేదామెకి. బేసిక్‌గా దయగల తల్లి. తెలివిగల యువతి. కాని ఆ వ్యాధిపై తృకంగా వచ్చే అవకాశము వున్నది గనక దానికి బలైంది'' అని సర్టిఫై చేశాడు.

విడుదల చేశారు కోర్టువారు.

కథా నిలయం
5736
శ్రీకాకుళం